



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## అశ్వవాహనంపై కామాక్షితాయి



**బుచ్చి అక్టోబర్ 6 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాలోని శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి సన్నిధిలో విజయదశమి సందర్భంగా అమ్మవారు అశ్వవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు పెద్దఎత్తున అమ్మవార్ని దర్శించుకున్నారు. సాయింత్ర సెమీ పూజ నిర్వమించారు. ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేశారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు దంపతులు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలకమండలి సభ్యులు పర్యవేక్షించారు.

## శ్రీవాసవి మాతకు వైభవంగా నగరోత్సవం



**నెల్లూరు అక్టోబర్ 06 ప్రభాతవార్త-హరనాథపురం** నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేటలో వెలసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం నగరోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మేళతాళాలు, వేదమంత్రాలు, కళాకారుల నృత్యాలతో నగరోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. దేవస్థానం గౌరవాధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొని అమ్మవారిని పల్లకిలో ఊరేగిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని హారతులిచ్చారు. గురువారం అమ్మవారి గర్భగుడిలో దర్బారు అలంకారం నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో అమ్మవారి ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. కేరళ వాయిద్యాల కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నారు.

## నేడు సమాచారహక్కు చట్టం కమీషనర్ రాక

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 6 ప్రభాతవార్త** రాష్ట్ర సమాచారహక్కుచట్టం కమీషనర్ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి బీవీరమణకుమార్ శుక్రవారం నెల్లూరుకు రానున్నారు. విజయవాడ నుండి ఉదయం 9.43 గంటలకు నెల్లూరు చేరుకొనే ఆయన పోలీస్ గెస్ట్‌హౌస్‌లో బస చేయనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు జిల్లాపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో జిల్లా అధికారులు, ఆర్‌టిఐ దరఖాస్తుదారులు, లా స్టూడెంట్స్ తదితరులు పాల్గొనే సమాచారహక్కుచట్టంపై జరిగే వర్కుషాపుకు హాజరవుతారు. శుక్రవారం రాత్రి నెల్లూరులోనే బసచేసే ఆయన శనివారం స్థానికంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో పాల్గొని సాయంత్రం 6.20 గంటలకు విజయవాడ బయల్దేరుతారు.

## రేషన్‌షాపులపై విజిలెన్స్ అధికారుల దాడులు



**చేజర్ల, అక్టోబర్6, ప్రభాతవార్త:** చేజర్ల మండలం నాగులవెలటూరు లోని ఓ చౌకదుకాణంపై విజిలెన్స్ అధికారులు గురువారం సాయంత్రం దాడులు నిర్వహించారు. మధ్యాహ్నం 3గంటలకు చౌకదుకాణం వద్దకు వెళ్ళిన విజిలెన్స్ అధికారులు సాయంత్రం వరకు అక్కడే కూర్చొని ఉన్నారు. వీరు సాయంత్రం వరకు ఎదురుచూస్తున్నా చౌకదుకాణానికి మాత్రం తాళం తీయలేదు . ఇంతలోనే విజిలెన్స్ అధికారులకు ఎవరినుంచో ఫోన్ రావడంతో అలాగే సార్ స్టాక్ సరిగానే ఉంది. అలాగే చేస్తాంసార్ అంటూ ఫోన్‌లో మాట్లాడడం వినిపించింది. షాప్ తాళం తీయకుండానే అందులో స్టాక్ ఏమాత్రం ఉందో తెలుసుకొనకుండానే అంతా సక్రమమేనని అధికారులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. రాత్రి పొద్దుపోయేవరకు విజిలెన్స్ అధికారులు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు .

## యధేచ్చగా అక్రమ బొగ్గు బట్టీలు



**అనంతసాగరం, అక్టోబర్6, ప్రభాతవార్త:** అనంతసాగరం మండలంలోని అక్రమ బొగ్గు నిర్వాహకుల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా అందచందంగా యధేచ్చగా సాగుతోంది. జిల్లాలో బొగ్గుకు గిరాకీ ఎక్కువగా ఉండడంతో ధనార్జనే ధ్యేయంగా ఆర్థికంగా స్థిరపడేందుకు కొందరు అక్రమ బొగ్గు వ్యాపారాన్ని ఎంచుకున్నారు. అనంతసాగరం మండలంలో కొంతమంది వ్యాపార్తులు ఈ దందా సాగించడం పరిపాటిగామారింది. మండలంలో బొగ్గు కాలే ్చందుకు బర్నింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి అయితే కొంతమందికే బొగ్గు కాల్చేందుకు అనుమతులు ఉన్నాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి యధేచ్చగా అధికారుల అనుమతులు లేకుండా బొగ్గను కాలుస్తున్నారని విమర్శలకు తావునిస్తున్నాయి. మండలంలో అధికారికంగా బొగ్గను కాలే ్చందుకు కొన్ని బట్టీఉ ఉంటే అనాధికారికంగా 50కిపైగా ఉన్నట్లు సమాచారం. అనధికారికంగా బొగ్గు కాల్చే వ్యాపారస్తులకు అధికారుల నిబంధనలకు విరుద్ధంగా బొగ్గను కాలుస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.

కమ్మవారిపల్లి నుంచి శంకర్‌నగరం వరకు , బొమ్మవరం నుండి అనంతసాగరం వరకు అక్రమార్కులు బొగ్గు బట్టీలను ఏర్పాటు చేసుకన్నారని సమాచారం. రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ బొగ్గు నిర్వాహకులకు వారికి కేటాయించిన ప్రదేశాల్లో బొగ్గు కాల్చాలి కానీ కొంతమంది నిబంధనలు విరుద్ధంగా వారికి అనుకూలమైన ప్రదేశాల్లో బొగ్గు కాలుస్తున్నారనేవిమర్శలు విన్పిస్తున్నాయి. బొగ్గు కాలే ్చ పరిసర ప్రాంతాల్లో పొగ పొల్చుకోలేక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. పేద ప్రజలు హాస్పెటల్‌కి వెళ్ళి చూపించగా వైద్యులు పరిక్షలు నిర్వహించి పొగ కాలుష్యం కారణంగా ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయని డాక్టర్లు చెప్పారని ప్రజలు పేర్కొన్నారు. బొగ్గు వ్యాపారస్తులతో తమకు ప్రాణ హాని పొంది ఉందని పరిసర ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటవీశాఖ అధికారులు అనధికారిక బొగ్గు బట్టీలపై కొరడా ఝులిపించినా వ్యాపారస్తుల్లో మార్పు రాకపోవడంపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈవిషయాన్ని డిఆర్‌ఒ ఖాజారహమతుల్లా ని వివరణ కోరగా ఇటీవల అక్రమ బొగ్గు బట్టిలపై తనిఖీలు నిర్వహించి అపరాధరుసుం విధించామని , మరలా ఇలాంటివి జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్‌గా సుధాకర్



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 6 ప్రభాతవార్త** తెలుగుగంగ ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్ (ఇన్‌చార్జ్)గా ఎంవీసుధాకర్‌ను జిల్లా కలెక్టర్ నియమించారు. టీజీపీ స్పెషల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న బాపిరెడ్డి తాజాగా నుడా వైస్‌చైర్‌పర్సన్‌గా బదిలీ అయిన నేపథ్యంలో పీఏ టూ స్పెషల్ కలెక్టర్‌గా వున్న సుధాకర్‌ను పూర్తి అదనపు బాధ్యతలతో టీజీపీ స్పెషల్ కలెక్టర్‌గా నియమించారు.

## నాబార్డు సహకారంతో జరుగుతున్న పనులు వేగవంతం



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 6 ప్రభాతవార్త** జిల్లాలో నాబార్డు సహకారంతో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కేవీఎస్‌చక్రధర్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. నాబార్డు నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆయన గురువారం క్యాంప్ కార్యాలయంలో సంబందిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల సమగ్రాభివృద్ధికి నాబార్డు నిధులతో ఎంతగానో ఉపయోపడ్డాయన్నారు. నాబార్డు ద్వారా మంజూరైన అన్ని పనులను మొదలుపెట్టి త్వరితగతిన పూర్తిచేయాలన్న ఆయన పూర్తయిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు బిల్లులను అప్‌లోడ్ చేయాలన్నారు. ముఖ్యంగా సమగ్రశిక్ష, ఆర్‌డబ్ల్యుఎస్, ఆర్‌ఎండ్‌బి, వైద్యఆరోగ్యశాఖ, పంచాయితీ, డ్వామాశాఖల అధికారులు నాబార్డు నిధులతో జరుగుతున్న పనులపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. సమావేశంలో పాల్గొన్న నాబార్డు డిడిఎం రవిసింగ్ ఈ సందర్భంగా జిల్లాలో నాబార్డు నిధులతో జరుగుతున్న పనుల వివరాలను తెలియజేశారు. కాగా ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎస్‌ఈ శివారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ రంగవరప్రసాద్, సమగ్ర శిక్ష ఈఈ శ్రావణ్‌కుమార్, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఈఈ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించండి

**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న కార్యదర్శులు విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించి క్షేత్ర స్థాయిలో ప్రజలకు సంక్షేమం అందేలా బాధ్యత వహించాలని కమిషనర్ డి.హరిత సూచించారు.

స్థానిక 1, 2, 9 డివిజన్‌లలోని ద్వారకానగర్, విశ్వ హాస్పిటల్, కుసుమ హరిజనవాడ సచివాలయాలను కమిషనర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయంలో సంక్షేమ పథకాల అమలు రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించి సచివాలయం పరిధిలోని గృహాలు, కమర్షియల్ భవనాలన్నింటికీ చెత్త సేకరణ బిన్స్ పంపిణీ చేశారా అని విచారించారు. కమర్షియల్ ఆస్తి పన్నులతో పాటు ఇంటింటి చెత్త సేకరణకు యూజర్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సచివాలయం కార్యదర్శులకు ఆదేశించారు. కార్యదర్శులంతా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ప్రతి రోజూ తప్పక ధరించాలని కమిషనర్ సూచించారు.



## స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**కోవూరు, అక్టోబర్6 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాలకు స్పందనలో వచ్చే అర్జీల పరిష్కారంపై సంబంధిత ఉద్యోగులు ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో వాటిని పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామ సచివాలయాలను గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాలకు వివిధ పనులపై వచ్చే అర్జీదారులకు తగు పరిష్కారం చూపేలా దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సచివాలయ సిబ్బంది ప్రభుత్వం నిర్దేశించిన వేళలను తప్పక పాటించాలన్నారు. విధి నిర్వహణలో అంకితభావం తప్పనిసరి అన్నారు. ప్రభుత్వం ఈ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసిన లక్ష్యం నెరవేరాలంటే సచివాలయ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే అది నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, పంచాయతీ కార్యదర్శులు శివకుమార్, కరుణ, గ్రామ సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.



## కలెక్టరేట్ వద్ద యువకుడి ఆత్మహత్యాయత్నం



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 6 ప్రభాతవార్త** మణికట్టు వద్ద కత్తితో కోసుకొని ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన గురువారం కలెక్టరేట్ వద్ద చోటుచేసుకుంది. వంశీకృష్ణ అనే యువకుడు తన సమస్య పరిష్కరించాలని..తమకు అన్యాయం జరిగిందని అరుస్తూ తనతో తెచ్చుకున్న కత్తితో చేయి కోసుకున్నాడు. కోవూరు సమీపంలోని సాలుచింతలలో ఆన్‌లైన్ సెంటర్ నడుపుతున్నట్లు పేర్కొన్న వంశీకృష్ణ తన తల్లి కలెక్టరేట్‌లో తహసీల్దార్‌గా రిటైరయ్యారని.. ఆమెను అవమానించారన్నారు. ఆరోజే తాను మరణించానని పేర్కొన్న వంశీకృష్ణ ఏమీ చేయలేని పరిస్ధితులలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాన్నన్నారు. వంశీకృష్ణ చెబుతున్న కథనం ఇలా వుండగా ఆయన తల్లితండ్రులు చెబుతున్న కథనం మరో విధంగా వుంది. కోవూరులో నివాసం వుంటున్న వంశీకృష్ణ తల్లితండ్రులు రఘురామప్రసాద్ (రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి) శేషశ్రీలక్ష్మి (రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్)లు ఈ సందర్భంగా మాట్లాడుతూ సాలుచింతలలో ఆన్‌లైన్‌సెంటర్ నడుపుకుంటున్న తమ కుమారుడ్ని ఆ షాపు ఖాళీ చేయాలంటూ కొందరు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో షాప్‌కు అవసరమైన స్టేషనరీ కోసం నెల్లూరుకు వెళ్ళిన వంశీకృష్ణ ఈ దారుణానికి పాల్పడ్డారన్నారు. ఏదిఏమైనా కలెక్టరేట్ వద్ద జరిగిన ఈ సంఘటన సంచలనానికి దారితీసింది. కాగా సమాచారం అందుకున్న ఒకటోనగర పోలీసులు వంశీకృష్ణను చికిత్స నిమిత్తం జయభారత్ హాస్పిటల్‌కు తరలించారు.

## మాజీ ఉపరాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు



**వెంకటాచలం అక్టోబర్ 6 ప్రభాతవార్త** భారత దేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయడు నెల్లూరులో మూడు రోజులు పర్యటన ముగించుకోని బుధవారం ఉదయం 7గంటలకు స్వర్ణభారత్ ట్రస్ట్ నుంచి గూడూరు బయలు దేరినారు.దీంతో స్వర్ణభారత్ ట్రస్ట్‌లో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, ఆర్డీవో మలోల, బిజేపి నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. గూడూరు నుంచి సంఘమిత్ర సూపర్ పాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి తమిళనాడులోని పెరంబూర్‌కు వెంకయ్యనాయడు చేరుకోనున్నారు.

## మూడు రాజదానులు ద్వారా అభివృద్ధి

**వెంకటాచలం అక్టోబర్ 6 ప్రభాతవార్త** మూడు రాజదానులు ద్వారా రాష్ట్ర అబివృద్ధి చేందుతుందని జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య తెలిపారు.మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని వెంకటాచలంలోని అయప్ప స్వామి దువాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.కోబ్బరికాయలు కోట్టి మొక్కులు తీర్చుకున్నారు.

## మైనింగ్ వద్దు -గ్రామాలే ముద్దు



**వింజమూరు, అక్టోబర్6, ప్రభాతవార్త:** ప్రశాంత పల్లెప్రాంతాల్లో మైనింగ్‌కు అనుమతినిచ్చి పరిసరాలను కలుషితం చేయవద్దని గురువారం వింజమూరు తహసిల్దార్ చొప్పా రవీ ంద్రబాబుకు కాటేపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామస్తులు ఏకగ్రీవంగా అభ్యర్థించారు. కాటేపల్లిలో మైనింగ్ పై ప్రజాభిప్రాయ సేకరణకు తహసిల్దార్ గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా సర్వేనెంబరు 288 పరిధిలో 39.50ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, అందులో కొండ ప్రాంతం కూడా కలిసి ఉందన్నారు. ఈకొండపై ఎంతో పురాతనమైన విందేటిఅమ్మవారి ఆలయం ఉందని , ఎంతో పురాతనమైన ఆలయంలో భక్తులు పూజలు నిర్వహిస్తూ ఉండేవారమన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మైనింగ్‌కు అనుమతిస్తే బ్లాస్టింగ్ ద్వారా కొండ మొత్తం ధ్వంసం అవుతుందని దాంతో ఆపరిసర ప్రాంతాల్లో పొలం సాగుచేసుకుంటున్న రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు .కొండ దిగువ భాగాన వందలాదిమంది పేదలకు ప్రభుత్వం గతంలో భూములు పంపిణీ చేసిందన్నారు. ప్రస్తుతం ఆ భూముల్లో బోర్లు వేసుకొని వ్యవసాయం చేసుకుంటూ పాడిపశ్రమను వృద్ధి చేసుకుంటున్నామన్నారు. ఈ కొండను ఆధారం చేసుకొని పరిసర ప్రాంతాల్లోని పశువులు, మేకలు, గొర్రెలు, ఇతర జీవాలు జీవిస్తున్నాయన్నారు. అంతేకాకుండా కొండకు 5కిలోమీటర్ల దూరంలోనే వింజమూరు నుండి కొండాపురం మండలం గొట్టిగుండాల గ్రామానికి వెళ్ళే రహదారి ఉందని , త్వరలోనే ఈప్రాంతంలో నడికుడి శ్రీకాళహస్తి రైలు మార్గం కూడా వెళుతుందన్నారు. గతంలోనే ఈ కొండకు మైనింగ్ లీజు పొందాలని ప్రయత్నించి ఉన్నారని అప్పట్లోనే గ్రామస్తులందరూ ఐక్యంగా పోరాడడంతో మైనింగ్‌కు అనుమతి ఇవ్వలేదన్నారు. కానీ మళ్ళీ మైనింగ్ యాజమాన్యం ఈ కొండను మైనింగ్‌కు అమతి ఇవ్వాలని పెద్ద ఎత్తున ప్రయత్నాలు సాగుతున్నాయని వారికి ఎట్టిపరిస్థితుల్లో అనుమతులు మంజూరు చేయరాదన్నారు. ఈ మైనింగ్‌కు అనుమతి వస్తే ఈప్రాంత వాసులు వలసలు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అధికారులు గ్రామస్తుల పక్షాన నిలిచి వచ్చిన అనుమతులను నిరాకరించాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు పల్లాపు పురుషోత్తం, ఆర్‌ఐ శిరాజ్, విఆర్‌ఒ కె.రమణయ్య, స్థానిక వైసిపి నాయకులు బండికృష్టారెడ్డి, గ్రామస్తులు రమేష్ ,కుండా నారాయణ, కె.మాలకొండయ్య, పరిసర ప్రాంతాల గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధికార వికేంద్రీకరణతో రాష్ట్ర సమగ్ర అభివృద్ధి



**వింజమూరు,అక్టోబర్6,ప్రభాతవార్త:** అధికార వికేంద్రీకరణతోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సాధ్యమవుతుందని మండల వైసిపి నేతలు పేర్కొన్నారు. విజయదశమిని పురస్కరించుకొని తిరుమలానగర్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈసందర్భంగా మండల వైసిపి కన్వీనర్ రేవనూరి శ్రీనివాసులురెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ జూపల్లి రాజారావ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలోని వారు అన్ని ప్రాంతాలు బాగుండాలని, అందులో అమరావతి ఒక భాగంగా ఉండాలే తప్ప ఏకైక రాజధాని పేరుతో మిగిలిన ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకోవడం దారుణమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి వికేంద్రీకరణ అనేదే ఏకైక మంత్రమని భావించి అన్ని ప్రాంతాలు బాగుండాలి అనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయానికి రాష్ట్రంలోని ప్రజలందరూ మద్ధతిస్తున్నారన్నారు. గత ముఖ్యమంత్రి అమరావతి 29గ్రామాలకు సంబంధించిన రియల్‌ఎస్టేట్ వెంచెర్‌గా చేసి తాత్కాలిక రాజధాని పేరుతో తప్పుదోవ పట్టించారన్నారు. ప్రస్తుతం అమరావతి రాజధాని పరిరక్షణ పేరుతో పాదయాత్ర చేస్తూ అన్ని ప్రాంతాల్లో విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. కావున రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయానికి ప్రజలందరూ మద్ధతివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, ఆనంగి శీనయ్య, ఆనంగి కృష్ణయ్య, రావూరు పెంచలరెడ్డి , మద్దూరు బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం



**వింజమూరు, అక్టోబర్6,ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవెంకటేశ ్వరస్వామికి అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తిరుమలానగర్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం వెంకటేశ్వరస్వామి కళ్యాణాన్ని ఆలయ అర్చకులు తిరుమలాచార్యులు, కుమారాచార్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవ ఉభకర్తలుగా చేజర్ల చలమారెడ్డి-మాధవి దంపతులు, కుటుంబ సభ ్యలు వ్యవహరించారు. స్వామివారి కళ్యాణానికి అవసరమైన పూజాసామాగ్రిని ఉభయకర్తలు ఆలయ అర్చకులకు అందజేశారు. ఉభయదాతలు అందజేసిన పూజాసా మాగ్రితో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని సర్వాంగ సుందరంగా పలు సుగంధ పుష్పభరితాలతో సకల ఆభరణాలతో అలంకరించి కళ్యాణవేదికపై అలంకరిం చా రు.అనంతరం శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను అలంకరించి కళ్యాణవేదిక వద్దకు తీసుకువచ్చారు.స్వా మి వారు, అమ్మవార్లు భక్తులకు నూతన వధూవరులుగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు కళ్యాణ ఘట్టా లను నిర్వహించారు. కళ్యాణ మహోత్సం సందర్భంగా ఆలయం గోవిందనామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త కాసా రాఘవరెడ్డి , కాసా రవీంద్రరెడ్డిలు పర్యవేక్షించారు. ఈ కా ర్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## శంఖవరంలో గ్రామసభ



**వింజమూరు ,అక్టోబర్6,ప్రభాతవార్త:** వింజమూరు మండలం శంఖవరంలో ని సచివాలయ ప్రాంగణంలో సర్పంచ్ భోగిరెడ్డి మల్లీశ్వరి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సర్పంచ్ మల్లీశ్వరి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు , పరిష్కారం గురించి చర్చించారు. వెంకటాద్రిపాళెం, శంఖవరం గ్రామాల్లో సిసిరోడ్లు ఏర్పాటు , డ్రైనేజీ నిర్మాణాలు , పారిశుధ్యం , పలు ప్రాంతాల్లో నూతన విద్యుత్ స్థంభాల ఏర్పాటు తదితర సమస్యలను సర్పంచ్ దృష్టికి గ్రామస్తులు తెచ్చారు. ఈసమావేశంలో 2023-24 ఆర్థికసంవత్సరానికి సంబంధించి జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకం ద్వారా పనులను గుర్తించి వాటి తీర్మానించాలన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశకార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రిన్స్‌పుల్ సెక్రటరీని కలిసిన ఎన్‌జిఓ సంఘనేతలు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 6ప్రభాతవార్త:** వైద్యఆరోగ్యశాఖ ఉద్యోగులకు సంబంధించిన 143 జిఓపై జిల్లా ఎన్‌జిఓ సంఘనేతలు గురువారం వెలగపూడిలోని సెక్రటేరియట్‌లో రాష్ట్ర ప్రతినిధులతో ఆశాఖక ప్రిన్స్‌పుల్ సెక్రటరీ కృష్ణబాబును కలిశారు. 143 జిఓపై వైద్యఆరోగ్యశాఖ ఉద్యోగులు పడుతున్న అపోహలను వారు ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. 143 జిఓలో వున్న 12 క్యాడర్లను కాకుండా 14 క్యాడర్లను అంటే హెల్త్ సూపర్‌వైజర్లను కూడా అందులో చేర్చాలని ఎన్‌జిఓ సంఘనేతలు ఈ సందర్భంగా కృష్ణబాబును కోరారు. వైద్యఆరోగ్యశాఖ ప్రిన్స్‌పుల్ సెక్రటరీని కలిసిన వారిలో రాష్ట్ర ఎన్‌జిఓ సంఘనేతలతోపాటు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## వింధ్యపరమేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాలు

**వింజమూరు, అక్టోబర్6,ప్రభాతవార్త:** వింజమూరు లోని నైరుతీ దిశలో కొండపై వెలసియున్న వింధ్య పరమేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శంఖవరం పంచాయతీకి చెందిన మహిళా భక్తులు కోలాటం అద్భుతంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని వివిధరకాల పూలతో చేసిన పల్లకిపై అధిష్టింపచేసి ఆలయం చుట్టూ ప్రదక్షణలు గావించారు . ఈకార్యక్రమాలను భూమిరెడ్డి నరేష్‌రెడ్డి, సర్పంచ్ భూమిరెడ్డి మల్లీశ్వరి, ఓబులురెడ్డి , ఆకుల వెంగమ్మ , భోగిరెడ్డి శాంతమ్మ , వెలుతుర్ల వెంకటలక్ష్మి లు పర్యవేక్షించారు.

## మహాలక్ష్మమ్మ అమ్మవారికి సామూహిక పూజలు



**విడవలూరు అక్టోబర్ 6ప్రభాతవార్త:** విడవలూరు మండలంలోని వావిళ్ల గ్రామంలో మహాలక్ష్మమ్మ అమ్మవారి నవరాత్రులు పుస్కరించుకొని పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బిట్ర సురేష్ ఆద్వర్యంలో మహోత్సవ ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ప్రజలు జరుపుకు న్నారు. విజయదశమి రోజు ప్రజలందరు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకొని పరశించా రు. గ్రామంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఉదయగిరిలో విద్యుత్ షార్టు సర్క్యూట్



**ఉదయగిరి అక్టోబర్ 6 ప్రభాతవార్త** :ఉదయగిరి బాలాజి నగర్‌లోని పోలేపల్లి కృష్ణమూర్తి ఇంటిలో గురువారం మద్యహ్నం 12 గంటల సమయంలో విద్యుత్ షార్టుసర్క్యూట్ జరిగింది. బాధితుడు కృష్ణమూర్తి మాట్లాడుతు 12 గంటల సమయంలో అధిక వోల్టేజి కారణంగా విద్యుత్ షార్టు సర్క్యూట్ జరిగి ఇంటిలోని పలు గృహోపకరణాలు, దుస్తులు, మంటలలో కాలిబూడిద అయ్యాయని తెలిపారు. ఇదే విధంగా రెండు నెలలు క్రితం అన్నపూర్ణ కాంప్లెక్స్‌లో కూడా ఒ టివి షాపులో విద్యుత్ షార్టు సర్క్యూట్ జరిగి టి.విలు కాలిపోవడం వల్ల లక్షల ఆస్తినష్టం జరిగింది.దీనిపై అధికారులు స్పందించి ఈవిధమైన ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ షార్టుసర్క్యుట్ ప్రమాదం వల్లనజరిగిన నష్టానికి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విన్నవించుకున్నారు.

## ఎస్టీకాలనీలో ఇసిసిఇడే

**ఆత్మకూరు, అక్టోబర్6, ప్రభాతవార్త:** ఆత్మకూరులోని ఎస్టీకాలనీ-1అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఇసిసిఇడేను నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త కె.రమణమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూరు సెక్టార్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ హాజరయ్యారు. ఆమె ఈసందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల మేధాశక్తి పెంపొందించేందుకు అంగన్‌వాడీ కేంద్రంలో అనేక రకాల ఆటవస్తువులు,శారీరక,మానసిక, సాంఘిక, మేధాభివృద్ధికి సంబంధించి అనేక రకాల అంశాల గురించి అంగన్‌వాడీ కార్యకర్తలు అందిస్తున్నారన్నారు. కావున చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని తల్లులను ఆమె కోరారు. ఈకార్యక్రమంలో హెల్పర్ నారాయ ణమ్మ, తల్లులు, చిన్నారులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు .పడమటి ముస్లిం వీధి అంగన్‌వాడీకేంద్రంలో ఆత్మకూరులోని పడమటి ముస్లింవీధి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఇసిసిఇడేను అంగన్‌వాడీ కార్యకర్త ఎస్.కె.హమీదున్నీసా ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆత్మకూరు సెక్టార్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ హాజరయ్యారు. ఈసంద్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటవస్తువులు, పౌష్టికాహారం అన్ని అందిస్తున్నామన్నారు. చిన్నారుల మేధోభివృద్ధికి అవసరమైన ఆటవస్తువులన్నీ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్నాయన్నారు. ఈసందర్భంగా తమ శాఖద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేసిన ప్లే మెటీరియల్‌ను ప్రదర్శించారు. తల్లులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారులు, తల్లులు, హెల్పర్ మెహరున్నీసితా తదితరులు పాల్గొన్నారు.

## నేడు గడపగడపకు మన ప్రభుత్వం

**చేజర్ల, అక్టోబర్6, ప్రభాతవార్త:** చేజర్ల మండలం ఆదూరుపల్లిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సమస్యలను గుర్తించేందుకోసం గ్రామసభను నిర్వహించనున్నట్లు చేజర్ల ఎంపిడిఒ ఎన్.విజయలలిత పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆమె కోరారు . సాధారణంగా సమస్యల కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు గడపగడపకు వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాన్ని కోరతారు. కానీ ఇక్కడమాత్రం సమస్యలున్నవారు నేరుగా సచివాలయంకు వచ్చి గ్రామసభలో సమస్యలను తెలియజేయాలని ఎంపిడిఒ పేర్కొనడం విశేషం.

## ఆత్మకూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా మల్లి నాగేశ్వరరావ్

**ఆత్మకూరు, అక్టోబర్6, ప్రభాతవార్త:** ఆత్మకూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా మల్లి నాగేశ్వరరావ్‌ను నియమిస్తూ గుంటూరు రేంజ్ ఐజి డాక్టర్ త్రివిక్రమ్‌వర్మ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆత్మకూరు సర్కిల్‌ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న జి.వేణుగోపాల్‌రెడ్డి ఇటీవల బాపట్ల రూరల్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గుంటూరు రేంజ్ ఆఫీస్‌లో పనిచేస్తున్న మల్లి నాగేశ్వరరావ్‌ను ఆత్మకూరు సిఐగా నియమించారు .మల్లి నాగేశ్వరరావ్ 2012-2013సంవత్సరంలో మర్రిపాడు పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐగా పనిచేశారు. విధినిర్వహణలో సమర్ధవంతమైన అధికారిగా గుర్తింపు ఉంది. ఆత్మకూరు సిఐగా ఒకటిరెండు రోజుల్లోఈయన బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

## మా ఇళ్లలో ఇక నుంచి జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోలు పెట్టుకుంటాం



**నెల్లూరు అక్టోబర్ 06 ప్రభాతవార్త-విద్య:** ఈరోజు నుంచి తమ ఇళ్లల్లో తమ ఇంటి దేవుళ్ల ఫోటోలుతో పాటు ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి ఫోటోలు కూడా పెట్టుకోవడం జరుగుతుందని 1998 డిఎస్సీ అభ్యర్ధులు స్పష్టం చేశారు.నెల్లూరు నగరంలోని మూలపేట ఏనుగు సుబ్బరామిరెడ్డి మున్సిపల్ ఉన్న పాఠశాలలో గురువారం 98 డిఎస్పీ అభ్యర్ధుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ లాంఛనంగా ప్రారంభమైంది.మొదటి రోజు సర్టిఫికేట్ వెరిఫికేషన్ కార్యక్రమంను జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ పరిశీలించారు.అనంతరం పాఠశాల ఆవరణంలో అభ్యర్ధులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తిం చేశారు.ఈసంధర్భంగా జిల్లా నాయకులైన రాఘవేంద్ర,భైరవకోన శ్రీనివాసులు,కాటిబోయిన శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ 24ఏళ్లుగా ఎంతో మంది ముఖ్యమంత్రిగా పని చేశారని అందులో ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ఉన్నారని ఆయన హయంలో తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుకునే అవకాశం వచ్చినప్పటికీ న్యాయం చేయలేదని ఎనో న్నిమార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన తమపై కనికరం చూపలేదని దుయ్యబట్టారు.ఇలాంటి పరిస్దితుల్లో గత ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో తమ గోడును వినిపించగా అధికారంలోకి వస్తే ఎంత మంది అర్హత అభ్యర్ధులు ఉన్నా వారందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామి ఇచ్చారని ఆహామీ మేరకు మడమతిప్పని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో తాము అతిత్వరలో ఉద్యోగాల్లో చేరబోతున్నామని ఈఆనందరం కుటుంబ సమేతంగా పంచుకుంటున్నామని ఇలాంటి ముఖ్యమంత్రి జీవిత కాలం ఉండాలని తాము ఆభగవంతుడిని నిత్యం వేడుకుంటామని అన్నా రు.తామే కాకుండా తమ పిల్లలు,కుటుంబ సభ్యులు,బంధువులు సైతం జగన్మోహన్‌రెడ్డిని మర్చిపోవమని స్పష్టం చేశారు.గురువారం జరిగిన సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు వందమంది అభ్యర్ధులకు గాను 89 మంది హాజరు కాగా 11మంది గైరహాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం యధావిధిగా సర్టిఫికేషన్ వెరిఫికేషన్ జరుగుతుందని అభ్యర్ధులు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.


## ఆర్‌ఎండ్‌బి గెస్ట్‌హౌస్‌కు అలంకారంగా శిధిలవాహనాలు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 6 ప్రభాతవార్త:** నెల్లూరులోని ఆర్‌ఎండ్‌బి గెస్ట్‌హౌస్‌కు అలంకారంగా ప్రభుత్వ శిధిలవాహనాలు దీర్ఘకాలంగా పడివున్నాయి. పలు శాఖల జిల్లాస్థాయి అధికారులకు దీర్ఘకాలంగా సేవలందించిన ఆ వాహనాలు ప్రస్తుతం ఎండకు ఎండుతూ.వానకు తడుస్తూ గెస్ట్‌హౌస్ ఆవరణంలో పడివుండడం గమనార్హం. జాయింట్ కలెక్టర్, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరక్టర్, జిల్లాపరిషత్ సీఈఓ ఇలా పలువురు జిల్లాస్థాయి అధికారులకు సుదీర్ఘకాలంపాటు సేవలందించిన ఈ వాహనాలు ప్రస్తుతం శిధిలా వస్థకు చేరుకున్నాయి. ఏపీ 26 ఏసీ 26, ఏపీ 26 ఏఎఫ్ 6959, ఏపీ 26 పీ 1, ఏపీ 26 పి 4446, ఏపీ 26




ఏడబ్ల్యు 111, ఏపీ 26 ఆర్ 9789 తదితర నెంబర్లుగల ప్రభుత్వ వాహనాలు ఆలనాపాలనా కరవై గెస్ట్‌హౌస్‌లో పడివుండడం గమనార్హం. రిపేర్లు చేస్తే తిరిగి వినియోగంలోకి వచ్చే పనైతే ఆ పని చేయించడమో.లేకపోతే వేలం వేయడమో చేయాల్సిన జిల్లా యంత్రాంగం ఆ దిశగా అడుగులు వేయకపోతుండడం విమర్శలకు దారితీస్తోంది. మనకి కాదుగా..అన్న చందాన వారు వ్యవహరిస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తోంది.




# 80వ సారి రక్తదానం చేసిన రవిప్రకాష్

**కావలి, అక్టోబరు 6 ప్రభాతవార్త:** కావలి పట్టణానికి చెందిన రక్తదాన రంగంలో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడానికి ప్రదానకారకుడు డాకారపు రవిప్రకాష్ అని కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్ర కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు.

గురువారం రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ రవిప్రకాష్ 80వ సారి రక్తదానం చేయడంతో ఏర్పాటు చేసిన అభినందనలో సభలో డాక్టర్ రవికుమార్ పాల్గొని మాట్లాడారు. 40 సంవత్సరాల పాటు రక్తదాన, రెడ్‌క్రాస్ ఉద్యమాలలో అంకితభావంతో పనిచేసి జీవితానికి సార్ధకత తెచ్చుకున్న రవిప్రకాష్ ఎంతో ధన్యుడన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్‌ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగిగా రవిప్రకాష్ విధుల్ని సక్రమంగా నిర్వహిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం తమకెంతో గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బాధ్యులు దామిశెట్టి సుధీర్‌నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు ,దాత, సేవాతత్పరుడు కలికి శ్రీహరిరెడ్డి, ఒరుగంటి వెంకటేశ్వర్లు, పార్వతి శంకర్, శ్రీనాధ్‌రెడ్డి,యం. వేణుగోపాలరావు, జె.సుమతీలత, ప్రముఖ ఇంద్రజాలకులు మాధవరావు, డాక్టర్ కృష్ణారావు, జేడీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు మాకినేని అరుణ, పవన్‌కళ్యాణ్ కావలి పట్టణ అధ్యక్షులు ఆలా శ్రీనాధ్ తదితరులు పాల్గొని రవిప్రకాష్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు.



## ఘనంగా పోలంరెడ్డి జన్మదిన వేడుకలు



**బుచ్చి అక్టోబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం టిడిపి కార్యాలయంలో కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.నాయకులు కేకున్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు.ఈకార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అన్నారు. నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధి అనిర్వచనీయమని అన్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్‌ప్యాకెట్లు, బిస్కెట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తల హరికృష్ణ,తాళ్ల నరసింహస్వామి,దుగ్గిశెట్టి హరినాద్,వల్లూరు శ్రీనివాసులు, నాగరాజు, బండ్ల కొండయ్య, పాల్గోన్నారు.

## అమరా బచ్చు ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యానికి ప్రాధాన్యం



**బిట్రగుంట, అక్టోబరు 6 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులోని స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా, వైద్య సేవా రంగాలకు స్వీయ నిధులతో కార్యక్రమాలు చేపడుతున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కృష్ణకుమార్ బచ్చు తెలిపారు. బోగోలులోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ట్రస్ట్ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన మాట్లాడారు. త్వరలో బోగోలులోని కప్పరాళ్ళతిప్పకు వెళ్లే మార్గంలో వున్న హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి, నార్తు ఆమలూరులో చైల్డ్ అనాధ ఆశ్రమంలో ఉన్నత పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి, క్లినిక్‌కు తమ నిధుల్ని ట్రస్ట్ తరపున అందజేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా కొండబిట్రగుంటలోని అన్నదాన సత్రానికి, కార్యాలయ పరిపాలన భవనానికి 74 లక్షల రూపాయలు విరాళాన్ని అందజేయడం జరిగిందన్నారు. బోగోలులోని పీర్ల చావిడికి ముస్లింల కోరికపై నిధులు మంజూరు చేస్తామన్నారు. ఇంకా ఎవరైనా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలకు ముందుకు వస్తే తమ సోదరి స్వర్గీయ అమరా పేరు మీద నిధులు అందజేసి సేవలందిస్తామన్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యులు శేషాద్రి వాసు, డాక్టర్ ఆనంద్‌సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పాలనలో అభివృద్ధి శూన్యం



**కావలి రూరల్, అక్టోబరు 6 ప్రభాతవార్త** గత తెలుగుదేశం పార్టీ పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని అభివృద్ధి జరిగి వుంటే రోడ్ల పరిస్థితి ఈ విధంగా వుండేది కాదని కావలి జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు ధ్వజమెత్తారు. కావలి ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపిపి ఆలూరి కొండమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండలంలో నాడు-నేడు, జల్‌జీవన్ మిషన్, జగనన్న స్వచ్ఛ సంకల్పం, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. వివిధ శాఖల అధికారులు వారి శాఖలో అమలైన, అమలు కాబోతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వారివారి గ్రామ పంచాయతీలలోని సమస్యలు గురించి సమావేశం దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులు సమాధానం చెప్పారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు మాట్లాడుతూ కావలి మండలంలో రోడ్లు అధ్వానంగా వున్నాయని తెలుగుదేశం పార్టీ నాయకులు రాద్దాంతం చేస్తున్నారన్నారు. తుమ్మలపెంట రోడ్డు గుండా ఐదు గ్రామ పంచాయతీలకు సంబంధించి రాకపోకలు జరుగుతున్నాయన్నారు. టిడిపి పాలనలో ఈ టిడిపి నాయకులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పుడు బురదలో కూర్చోవడం, బురదలో దొర్లడం ఏమిటన్నారు. ఈ రోడ్డు ఈ విధంగా వుండడం వల్ల అటు ప్రభుత్వానికి ఇటు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి చెడ్డపేరు వస్తుందని అధికారులు వెంటనే మీపై అధికారులకు తెలియజేసి రోడ్డును పునరుద్దరించాలన్నారు. ఆయన అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఎంతో బాగుందని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు, మహిళలు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి, వైసిపి నాయకులకు ఎక్కడ పట్టినా బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రానున్నది వరి సీజన్  అని మండలంలో విత్తనాల కొరత లేకుండా చూడాలన్నారు. రోడ్లపై ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు కలుగజేసుకొని తుమ్మలపెంట రోడ్డును రాష్ట్ర స్థాయి అధికారులు కూడా పరిశీలించారన్నారు. అతి త్వరలో తుమ్మలపెంట రోడ్డుకు మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. ఎంపిపి ఆలూరి కొండమ్మ మాట్లాడుతూ మండలంలోని పలు సమస్యలపై సమావేశం దృష్టికి తీసుకురావడం జరిగిందని వీటిని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి తెలియజేసి పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు అరగల కవిత, పామంచి రాజయ్య, మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జగనన్న స్వచ్ఛ సంకల్పం పై సమీక్ష



**కలిగిరి, అక్టోబర్6, ప్రభాతవార్త;** ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో  అధికారులు, శిబ్బంది ఎక్కడా నిర్లక్ష్యం చూపరాదరి కలిగిరి యంపిడిఓ  కళాదర్‌రావు తెలిపారు. గురువారం కలిగిరి యంపిడిఓ కార్యాలయంలో జగనన్న స్వచ్ఛ సంకల్పం అనే అంశపై  మండలంలోని పంచాయితీ అధికారులతోసమీక్షా సమావేశం జరిగింది. ఈసమావేశంలో యంపిడిఓ మాట్లాడుతూ గ్రామ సచివాలయాలోని ఇ సర్వీసెస్, ల్యామినేషన్‌సర్వీసులు,స్కూల్ పిల్లల డ్రాపవుట్‌వంటి కార్యక్రమాల్లో పంచాయితీ అధికారుల పనితీరు మెరుగు పరచుకోవాలన్నారు. 2022,23 సంవత్సరమునకు సంభందించి ఇంటిపన్నులవసూళ్లు వేగవంతం చేయాలని, గ్రాడ్యుయోషన్ ఓటర్ల నమోదుకార్యక్రమం వేగవంతం చేయాలని యంపిడిఓ తెలిపారు.

## వైభవంగా గ్రామోత్సవం

**కోవూరు,అక్టోబర్6 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రధాన రహదారిలో వెలసి ఉన్న నాగవరపమ్మ దేవస్థానంలో నవరాత్రిఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. అమ్మవారిని గ్రామ నలువీధుల్లో గ్రా మోత్సవ కార్యక్రమాన్ని కనులపండు వగా చేపట్టారు. గురువారం మధ్యాహ్నం వరకు అమ్మవారు కోవూరు పురవీధుల్లో ఊరేగారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య, రుత్వికులు సుబ్బయ్య స్వామి, వంశీ స్వామి, ఆలయ నిర్వాహణ కర్తలు అత్తిపల్లి శివారెడ్డి, వి. మల్లికార్జున్‌రెడ్డి, న్యాయవాది ప్రసాద్, భక్తులు ఉన్నారు.



## సాంకేతిక పరిజ్ఞానాన్ని సానుకూలంగా వినియోగించుకోవాలి



**కోవూరు,అక్టోబర్6 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞా నాన్ని సానుకూలంగా ఉపయోగించుకోవాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు నరసింహారెడ్డి అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎస్అండ్ హెచ్ విభాగం నెల్లూరు ప్రియదర్శిని లయన్స్‌క్లబ్ సం యుక్త ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యా ర్థులకు కెరియర్ అభివృద్ధి అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ  సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కళాశా లలో రూపొందించిన ప్రవర్తన నియమావ ళిని క్రమం తప్పకుండా పాటించాలన్నారు. ముఖ్యంగా సృజ నాత్మక ఆలోచన విధానంతో దేశ సాంకేతిక ప్రగతికి దోహదం చేయాలని సూచించారు. లయన్స్ క్లబ్ ప్రతి నిధులు ఎస్. సువర్ణకుమారి, ఏ. అఖిలలు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు వేగంగా అభివృద్ధి చెందు తున్న సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉండాలన్నారు. సబ్జెక్టులపై గట్టి పట్టు ఉండడమే కాకుండా నూతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఉపాధి నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, కళాశాల ఎస్ అండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ పీఎం కిషోర్, కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, సంధాన కర్త జగదీష్, అధ్యా పకులు, విద్యార్థులు ఉన్నారు.

## గ్రామోత్సవంలో కన్యకా పరమేశ్వరి



**కోవూరు,అక్టోబర్6 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు అవధానం నందకిషోర్ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు.  వసంతోత్సవం , పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నుల పం డువగా చేపట్టారు. అనంతరం అమ్మవారు దర్బార్ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్ర మానికి ఉభయకర్తలుగా మాదాల వెంకట జనార్ధన్, విజయలక్ష్మి దంపతులు వ్యవహరించారు.  ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్ రమేష్, నవీన్, అనిల్, హరీష్, సత్యనారాయణ, రమేష్‌బాబులు ఉన్నారు.

## ఈకేవీఐసీ చేయించుకుంటేనే ఈ-పంట నమోదు



**కోవూరు,అక్టోబర్6 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా ఈకేవైసీ చేయిం చుకుంటేనే ఈ-పంట నమోదు పూర్తి అవుతుందని జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామ సచివాలయంలో ఈకేవైసీ నమోదు కార్యక్రమాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల భీమాకు అర్హత సాధించాలంటే అక్టో బర్ 12వ తేది లోగా రైతుభరోసా కేంద్రాల్లో ఈకేవైసీని రైతులు నమోదు చేసుకోవాలన్నారు. ఈకేవైసీ పూర్తయిన రైతుల జాబితాను అక్టోబర్ 16వ తేది నుంచి సామాజిక తనిఖీ కోసం సంబంధిత ఆర్‌బీకేలలో ఉంచ డం జరుగుతుందన్నారు. రైతుభరోసా కేంద్రాల్లో రైతుకు అందుబాటులో వరి విత్తనాలైన బీపీటీ-5204, ఎన్ఎల్ఆర్-34449, ఆర్ఎన్ఆర్-15048రకాలు ఉన్నాయని, రైతులు వాటిని పూర్తిస్థాయిలో సద్వినియో గం చేసుకోవాలన్నారు.  మండల వ్యవసాయాధికారి ఇందిరావతి, వీఏఏ మెహర్నిసా ఉన్నారు.

## జగనన్న స్వచ్ఛ సంక్లపంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**కోవూరు,అక్టోబర్6 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శులు గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి సూచించారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా ప్రజలు కూడా పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి పన్నులు, కుళాయి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. చెత్త చెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను, ఇంటింటికీ వచ్చే గ్రీన్ అంబాజిడర్లకు తడి చెత్త, పొడి చెత్త రూపంలో అందజేయాలన్నారు. ఈ సమీక్షలో మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో గుర్తింపు తప్పనిసరి



**కోవూరు,అక్టోబర్6 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు తప్పనిసరి అని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తెలిపారు. కోవూరు మండలంలోని ప్రైవేట్ పాఠశాలలను గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైల్డ్ ఇన్‌ఫో లోనూ, ప్రైవేట్ పాఠశాలల హాజరు రిజిస్టర్లలో విద్యార్థుల వివరాలు కూడా నిశితంగా పరిశీలించడం జరిగిందన్నారు. ప్రతి ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీఆర్‌పీలు ఉన్నారు.

## స్నేహితుడి జయంతికి రక్తదానం



**కావలి, అక్టోబరు ప్రభాతవార్త** స్నేహితుడు పుల్లా నాగరాజు జయంతిని పురస్కరిం చుకొని కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో 26 మంది మిత్ర బృందం  గురువారం రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో  బి.శశిధర్, పి.బాలాజీ, యు.మనోహర్, కె.సుభాషిణి, పి.సురేంద్ర, కె.మనోహర్‌లు మాట్లాడారు. రెండు సంవత్సరాల క్రితం తమ మిత్ర బృందంలోని పుల్లా నాగరాజు ప్రమాదవశాత్తు మృతి చెందారన్నారు. తమ మిత్రుని జయంతిని పురస్కరించుకొని రక్తదానం చేయడం జరిగిందన్నారు.

## చెన్నూరురోడ్డు విస్తరణకు కొలతలు



**బుచ్చి అక్టోబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని చెన్నూరురోడ్డు విస్తరణకు కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి పర్యవేక్షణలో అధికారులు కొలతలు తీశారు.నగరపాలక పంచాయితీ వారి స్దలం వరకు వారు గుర్తులు పెట్టినట్లు తెలిపారు.పూర్తి స్దాయిలో కొలతలు అయినపోయిన తరువాత రోడ్డు విస్తరణ పనులు చేయనున్నట్లు కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.ఎవ్వరికి ఇబ్బందులు లేకుండా రోడ్డు విస్తరణ పనులు చేయనున్నట్లు ఆయన చెప్పారు.

## ండ్‌క్రాస్ చైర్మన్ రవిప్రకాష్ జన్మదిన వేడుకలు



**కావలి, అక్టోబరు 6 ప్రభాతవార్త** కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కావలి రెడ్‌క్రాస్‌లో పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షులు ఆలా శ్రీనాధ్ ఆధ్వర్యంలో రవిప్రకాష్‌ను దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. స్వీట్స్ అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పవన్‌కళ్యాణ్ అధ్యక్షులు ఆలా శ్రీనాధ్, కావలి జనసేన రూరల్ ఇన్‌చార్జ్ వెంకయ్య, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ రామాంజనేయులు, అజయ్, సంజయ్, చాన్‌బాషా తదితరులు పాల్గొని మాట్లాడారు. ఆపద సమయాలలో ఎంతో మందికి రక్తం అందించి ఆదుకున్న ప్రాణదాత రవిప్రకాష్ అని కొనియాడారు. కరోనాకష్టకాలంలో ఎంతో మంది ఆక్సిజన్ కాన్సెంట్రేటర్లు అందజేసి ఆదుకున్నగొప్ప వ్యక్తి అనికొనియాడారు.రక్తదాన  ఉద్యమానికి  ప్రేరకుడుగా,రక్తదాతగా  రవిప్రకాష్  అందరిమన్ననలు పొందారన్నారు.

## న్యాయవాది శివప్రసాద్‌రెడ్డికి నేషనల్ క్రిస్టియన్ డాక్టరేట్




**కావలి, అక్టోబరు 6 ప్రభాతవార్త** కావలి పట్టణ ప్రముఖ న్యాయవాది శివప్రసాద్‌రెడ్డికి నేషనల్ క్రిస్టియన్ గౌరవ డాక్టరేట్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా గురువారం కావలి డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్, షాలోమ్ వర్షిప్ ఫెలోషిప్ కమిటీ, షాలోమ్ మినిస్ట్రీస్, బ్రదరన్ ఫెలోషిప్ కమిటీల బాధ్యులు లాయర్ శివప్రసాద్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. గోవాలో నేషనల్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కౌన్సిల్ 5వ వార్షికోత్సవ సభ జరిగింది. ఈ సభలో ఆయనకు ఈ డాక్టరేట్‌ను అందజేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావత్, గోవా రాజకీయ నేత,నిబ్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ మార్టిన్ కాట్రగడ,సుప్రీం కోర్టు న్యాయవాది పి.ఎస్.వి.ప్రసాద్, నెల్లూరుజిల్లా అధ్యక్షులు పాడేటి థామస్, తెలంగాణా అధ్యక్షులు డేనియెల్ విజయ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ సాల్మన్ జార్జి, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ




**కావలి, అక్టోబరు 6 ప్రభాతవార్త** కావలి పట్టణ వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవా సంస్థ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో గురువారం దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు, బియ్యం, నగదు వితరణ చేశారు. ముసునూరు గిరిజన కాలనీలో నివసిస్తున్న లక్ష్మీనారాయణ, వెంకట రమణమ్మ దంపతుల పిల్లలు అంకమ రావు, శ్రీనులు దివ్యాంగులకు సంయుక్త సంస్థ సభ్యుల సహకారంతో నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం, వెయ్యి రూపాయలు నగదు అందజేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తెలిపారు.పుట్టుకతో దివ్యాంగులైన ఈ పిల్లల పేరు మీద పోస్టాఫీసులో 30 వేల రూపాయలు కూడా డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుట్టు శిక్షణ ట్రైనర్ షేక్ ఆయేషా, మహిళా పాల్గొన్నారు.

## ఘనంగా  పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి జన్మదిన వేడుకలు



కొడవలూరు అక్టోబర్ 4 ప్రభాతవార్త: కోవూరు నియోజకవర్గం అభివద్ధి ప్రదాత, మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలయజేసిన మండల కన్వీనర్ కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి.  కొడవలూరు మండలం. నార్త్‌రాజుపాళెం రాజుపాళెంలోని పి.ఆర్.ఎస్ కళ్యాణ మండపం నందు గురువారం మాజీ కోవూరు శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి జన్మదివేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద్భంగా  తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తల మధ్య మండల కన్వీనర్ కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి అద్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గం అభివృద్ధి కేవలం పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ద్యారా జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరకటి మల్లికార్జున్, ఎంపీటీసి గరికపాటి రాజేంద్ర, పోలంరెడ్డివెంకటేశ్వర్లురెడ్డి, నాయుడుపాలెం ఉపసర్పంచ్ మాగుంట సతీష్‌రెడ్డి,  వినీల్‌రెడ్డి, మాధవ్ తదితర స్థానిక నాయకులు పాల్గోన్నారు.

## బీదను సత్కరిస్తున్న దృశ్యం



**నెల్లూరు అక్టోబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయు డు, రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు.అచ్చెన్నాయుడులతో ఆదేశాల మేరకు నెల్లూరు నగర నియోజకవర్గానికి చెం దిన జలదంకి.రమేష్‌ని రాష్ట్ర రజక సాధికారిక సభ్యుడుగా, నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన కోవూరు.మధు రజక కన్వీనర్లుగా ఎన్నికైన సందర్భంగా గురువారం నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర సొంత కార్యాలయంలో వారు బీద.రవిచంద్రను మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సత్కారంలో వారితోపాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి గంజాం.రాఘవేంద్ర, నెల్లూరు పార్లమెంటు కార్యదర్శి కొడవలూరు.సుధాకర్, కావలి బీసీసెల్ ప్రధాన కార్యదర్శి వేటూరి.శివకుమార్, గంధం.అంకయ్య, కడనూతల.విజయ, దుర్గంపాటి.పద్మజ, బీమవంపు.వెంకటేశ్వర్లు, గంజాం.ప్రమోద్, పెనుమల్లి.మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేకపాటితో పేర్నాటి సమావేశం



**ఉదయగిరి అక్టోబర్ 6 ప్రభాతవార్త** ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని గురువారం ఉదయగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్ధి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్‌సి ఎన్నికల గురించి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేకర్‌రెడ్డి మాట్లాడుతు తమ నియోజకవర్గంలో మండలాల వారిగా ముఖ్యనాయకుల పర్య వేక్షణలో పట్టభద్రుల వివరాలను స్వీకరించే కార్యక్రమం మొదలు అయిందని తెలిపారు. దూర ప్రాంతాలలో నివసించే ఓటర్ల వివరాలను స్వీకరిస్తున్నామని అదే విధంగా ప్రతి మండలంలోని ప్రభుత్వ కార్యల యాలు, ప్రవేటు కార్యాలయాలలో పట్టభద్రుల ఓటర్ల యొక్క ఆవశ్యకతను తెలియజేసి వారి ఓట్లను గతంలో కంటే రెట్టింపు సంఖ్యలో నమోదు చేసుకునేలా కార్యక్రమాలు చేపట్టి పట్టభద్రుల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ముందుకుపోతామని తెలిపారు.

## ఉదయగిరిలో డెంగ్యూ కలకలం



**ఉదయగిరి అక్టోబర్ 6 ప్రభాతవార్త** ఉదయగిరి పట్టణంలోని దేవలాలగడ్డ వీధికి చెందిన హబీబాతభసుమ్ అనే చిన్నారికి డెంగ్యూ జ్వరం సోకింది. వారం రోజుల క్రితం చిన్నారి జ్వరం బారిన పడడంతో తల్లిదండ్రులు ఒప్రవేటు వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. వైద్యపరీక్షలు నిర్వహించి డెంగ్యూ జ్వరంగా నిర్ధారించారు. చిన్నారి పరిస్థితి విషమంగా మారడంతో వైద్యుల సూచనల మేరకు శనివారం చెన్నైలోని ఒ ప్రవేటు వైద్యశాలకు తరలించారు. ఈ విషయమై గండిపాళెం ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు డాక్టర్ శ్రీకళ ఆదేశాల మేరకు ఉదయగిరి దిలార్‌బావి వీధి, దేవలాలగడ్డ ప్రాంతాలలో ఇంటింటికి వెళ్ళి లార్వా, జ్వరాల సర్వే పర్యవేక్షించే విధంగా విద్యాబోధకుడు వెంకటసుబ్బయ్యను ఆదేశించారు. ఈకార్యక్రమంలో వెంకటసుబ్బయ్య, ఎఎన్‌ఎంలు, ఆశావాలింటర్లు పాల్గోన్నారు.

## వైభవంగా ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మకు పుష్పయాగం





**బుచ్చి అక్టోబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కాశీపాళెంలో శ్రీ ఆర వ్యైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారి సన్నిధిలో వైభవంగా పుష్పయాగం నిర్వహించారు. అలాగే ఉభయకర్త ఇంటి వద్ద నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా పూలను ఆలయం వద్దకు తీసుకొని వచ్చారు. వివిద ర కాల పూలతో అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించారు. పెద్దఎత్తున మహిళలు పాల్గోని అమ్మవారిని దర్శించుకొని తరించా రు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా అచ్యుత్ శివప్రసాద్, సురేఖలు వ్యవహారించారు. ఆలయ కమీటి వారు పెద్దఎ త్తున వస్త్రదానం, అన్నదానం చేశారు. కార్యక్రమాలను ఆలయ కమీటి చైర్మన్ బండారు వేణుగోపాల్, కార్యదర్శి రాజా రమేష్ లు పర్యవేక్షించారు.

## ఎస్‌మార్ట్ సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన 'పార్వతమ్మ'



**కావలి, అక్టోబరు 6 ప్రభాతవార్త** కావలి పట్టణం విష్ణాలయం వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌మార్ట్ సూపర్ మార్కెట్‌ను మాజీ ఎంపి, కావలి మాజీ శాసనసభ్యురాలు మాగుంట పార్వతమ్మ ప్రారంభించారు. ఎస్‌మార్ట్ అధినేత కూరంశెట్టి మధు ఆధ్వర్యంలో ఖాతాదారులను ఆకర్షించేలా తీర్చిదిద్దిన ఈ ప్రారంభో త్స వానికి ముఖ్యఅతిధిగా నెల్లూరు యమ్2 చైర్మన్ మాగుంట విజయ్‌రెడ్డి పాల్గొన్నారు. ఎస్‌మార్ట్‌ని ప్రారంభించిన మాగుంట పార్వతమ్మ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అన్ని వసతులతో ఎస్‌మార్ట్ సూపర్‌మార్కెను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఈ షాపు అధినేత మధుని, కుటుంబ సభ్యుల్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. కష్టపడి పనిచేసి పది మందికి సేవ చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాగుంట మమతారెడ్డి, మాగుంట నిఖిల్‌రెడ్డి, సౌందర్యమ్మ, కూరంశెట్టి మాల్యాద్రి, కూరంశెట్టి రాఘవమ్మ, కూరంశెట్టి సునీత, పెద్దచెరువు నీటి సంఘం మాజీ అధ్యక్షులు అల్లంపాటి పార్ధసారధిరెడ్డి, రైతు నాయకుడు, పెద్ద చెరువు నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కేతిరెడ్డి రామకోటారెడ్డి, కేతిరెడ్డి ఉషమ్మ, బిల్డింగ్ యజమాని, బంగారు వ్యాపార సంఘంకావలి అధ్యక్షులు నల్లూరు వెంకట రమేష్, కలవకూరి సుగుణకుమార్‌రెడ్డి, తిరివీధి ప్రసాద్, బిపిఎస్ అధినేత బెజవాడ ప్రకాష్‌రావు, మత్స్యకార నేత యాదగిరి, విశ్రాంత తహశీల్దార్ చార్లెస్, ప్రాసప్రవీణ అన్నదాత మణి, పట్టణంలోని ప్రముఖులు పాల్గొన్నారు.

## గుంట పోరంబోకు స్థలాల్లో నిర్మాణాలు వద్దు



**గంగవరం(కోవూరు), అక్టోబర్6 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని శ్రీనివాసపురం గిరిజన కాలనీల్లో గుంట పోరంబోకు స్థలాన్ని ఇది వరకే స్మశానానికి కేటాయించడం జరిగిందని, ఇందులో సొసైటీ గోదాము నిర్మాణాలు వద్దని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదాముల నిర్మాణానికి ఇంకా ఏదైనా అనువైన స్థలం ఉంటే అక్కడ కేటాయించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. స్మశానానికి కేటాయించిన ఈ స్థలంలో గోదాము నిర్మాణం వలన ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి తిరుపాల్‌రెడ్డి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, పంచాయతీ కార్యదర్శి కరుణ, గ్రామ రెవెన్యూ అధికారి జయరాజ్, తదితరులు ఉన్నారు.

## నాడు-నేడు పనుల్లో అలసత్వం వద్దు



**కోవూరు, అక్టోబర్6 ప్రభాతవార్త** : ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పథకాన్ని రూపొందించడం జరిగిందని , రెండవ విడత మంజూరైన పనులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేగవంతం అయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రావణ్‌కుమార్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం రెండవ విడత పనులు మంజూరైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సీఆర్‌పీలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ పథకంలో చేపడుతున్న పనులపై ప్రత్యేక చొరవ చూపుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సమిష్టి కృషితో నిర్మాణాలు వేగవంతం అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి పనులు సాగాలన్నారు. ఎక్కడా కూడా అలసత్వం లేకుండా పనులు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండలంలో ఈ పనులు మంజూరైన పాఠశాలల వారీగా ప్రగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి, మండల విద్యాశాఖ అధికారి రహీమ్, సమగ్ర శిక్ష ఏఈ ప్రవీణ్, ఉన్నారు.

## వైభవంగా ముగిసిన బాబా సమాది ఆరాధనా మహోత్సవాలు



**నెల్లూరు అక్టోబర్ 06 ప్రభాతవార్త-హరనాథపురం** నగరంలోని స్దానిక అద్దాల సాయిబాబా(సాయిదర్బార్) మందిరంలో శ్రీసాయిబాబా 104వ మహాసమాది ఆరాధన మహోత్సవాలు గురువారంతో ముగిశాయి. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం 5గంటలకు కాగడా హరతి, బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓం సాయి శ్రీసాయి జయజయ సాయి అఖండ సాయి నామ సంకీర్తలన అనంతరం స్వామివారికి మధ్యాహ్నం నక్షత్ర హారతి కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. అన్నసమారాధన, బాబా మహా సమాది చెందిన సమయంలో జరిగిన 306 జ్యోతుల ప్రజ్వలన, సమాది ఘట్టం పారాయణం, సంధ్యాహారతి, పల్లకీ సేవ, ఊంజల్ సేవ, శెజ్ హారతి, పవళింపుసేవ తదితర కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహించారు. గురువారం శ్రీసాయి సచ్చరిత్రము పూర్తి గ్రందము అఖండ పారాయణ కార్యక్రమాలతో మహోత్సవాలు ముగిశాయి. ఈకార్యక్రమంలో మందిర నిర్వాహకులు మధుసాయి, సాయి దర్బార్ గౌరవ సలహాదారులు పోబోలు రామసుబ్బయ్య, సాయి భక్త బృందం పాల్గొన్నారు.

## వేతనాలు-పెన్షన్లకై ఎదురుతెన్నులు




**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 6 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వేతనాల కోసం..పెన్షనర్లు పెన్షన్ల కోసం వేచిచూడాల్సిన పరిస్దితి ఏర్పడుతోంది. వైసీపీ పాలనలో కొంతకాలం ఈ పరిస్దితి వుండగా ఇటీవలకాలంగా ఆ పరిస్దితి లేదు. తాజాగా అదే పరస్దితి పునరావృతం కావడం గమనార్హం. సెప్టెంబర్ నెలకు చెందిన వేతనాలు, పెన్షన్లు అక్టోబర్ 1వ తేదీ ఆయా ఉద్యోగులు-రిటైర్డ్ ఉద్యోగుల బ్యాంక్ ఖాతాలలో జమ కావాల్సి వుండగా 6వ తేదీ దాటినా పలుశాఖల ఉద్యోగులకు వేతనాలు , పెన్షనర్లకు పెన్షన్లు అందకపోవడం గమనార్హం. ఉమ్మడి నెల్లూరుజిల్లాకు సంబంధించి జిల్లా ఖజానా కార్యాలయంతో పాటు 16 సబ్‌ట్రెజరీల ద్వారా సీఎఫ్‌ఎంఎస్ విధానంలో వేతనాలు, పెన్షన్లు వారి వారి వ్యక్తిగత ఖాతాలలో జమ అవుతుంటాయి. సెప్టెంబర్ నెలకు సంబంధించి విద్యాశాఖ, పంచాయితీరాజ్‌శాఖ, వ్యవసాయశాఖ తదితర శాఖల ఉద్యోగులకు నవంబరు 6వ తేదీ దాటినా నేటికీ వేతనాలు జమ కాకపోగా పలువురు పెన్షనర్లకు పెన్షన్ సొమ్ము జమ కాకపోవడం గమనార్హం. తెలుగు ప్రజలు ముఖ్యంగా జరుపుకొనే పండుగల్లో ఒకటైన దశరా దాదాపుగా వెళ్లిపోతున్నా...వేతనాలు, పెన్షన్లు జమ కాకపోవడంతో ఉద్యోగులు-పెన్షనర్లు సతమతమవుతున్నారు.

## రూ. వంద కోట్లతో పెన్నానదిపై వంతెన



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 6 ప్రభాతవార్త** నెల్లూరు నగరంలో పెన్నానదిపై రూ. వందకోట్ల రూపాయల నిధులతో నిర్మించనున్న రెండవ వంతెన నిర్మాణానికి పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్‌లు బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ నెల్లూరు నగరానికి వచ్చేందుకు పెన్నానదిపై ప్రస్తుతం ఒక్క బ్రిడ్జ్ మాత్రమే వుండడం..వాహనాల రద్దీ ఎక్కువ అవుతున్న నేపధ్యంలో రెండవ బ్రిడ్జ్ నిర్మించడం తప్పనిసరవుతోందన్నారు. రూ. వంద కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో రెండవ బ్రిడ్జ్ మంజూరయిందన్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఇదేకాక నెల్లూరుహైవేపై 3 ఫ్లైఓవర్ బ్రిడ్జ్‌లు మంజూరయ్యాయన్నారు. రైల్వే, టూరిజం, హైవేలకు సంబంధించి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి కేంద్ర ప్రాజెక్ట్‌ల సాధనకు కృషిచేస్తున్నామన్నారు.

## ఏనెల్ ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్ తనిఖీ



**నెల్లూరు అక్టోబర్6, ప్రభా తవార్త- వైద్యం** నగరంలోని మాగుంటలేఅవుట్‌లో నూతనంగా ప్రారంభించిన ఏనెల్ ఆసుపత్రిని గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం. పెంచలయ్యతనిఖీ చేశారు. ఆ ఆసుపత్రిలో ఉన్న స్కానింగు సెంటర్‌ని పరిశీలించారు. డీఎంహెచ్‌ఓ పెంచలయ్యఫామ్-ఎఫ్‌ని తప్పనిసరిగా ప్రతి నెలా 5వ తారీఖులోపు జిల్లా కార్యాలయానికి పంపించాలని ఆ ఆసుపత్రి యాజమాన్యానికి తెలియచేశారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే గది వద్ద పిసి అండ్ పిఎన్‌డిటీకి సంబంధించిన ఐఈసీ, ఫీజు వివరాలు డిస్ప్లే చేయాలని వారికి ఆయన సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని తెలిపారు. ఈ తనిఖీలో డాక్టర్ వెంకటరమణ, జిల్లా విస్తృత ప్రచార అధికారి శ్రీనివాసరావు, డాక్టర్ ప్రమోద్, హెల్త్ ఎడ్యుకేటర్ సునీతలు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



**నెల్లూరురూరల్, అక్టోబరు6 ప్రభాతవార్త** పేదరిక నిర్మూలనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యే యమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధ ర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకురూరల్ పరిధిలో రెండవ విడత గడపగడపకూ - మనప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం 25వడివిజన్ బుజబుజనెల్లూరు శ్రీరా మాలయం నుండి ప్రారంభించారు. ప్ర జలు వివిద సమస్యలను ఎమ్మెల్యే కోటం రెడ్డి దృష్టికి తీసుకురాగా, పరిష్కారానికి హామి ఇచ్చారు. ఇంటింటికీ తిరిగిన ఆయన సంక్షేమ పధకాలు అందుతున్నాయా లేదా అన్న అంశంపై ఆరా తీశారు. వివిద సంక్షేమ పధకాల గురించి వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేద ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే లా రాష్ట్రంలో కొనసాగుతోన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మహిళల అండ ముఖ్యమంత్రికి పుష్కలంగా ఉందన్నారు. బలహీన వర్గాలను మంత్రులు, ఉప ముఖ్యమంత్రులుగా చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతోందన్నారు. స్థానిక సమస్యల పరిష్కా రమే ధ్యేయమన్నారు. రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామి ఇచ్చారు. స్థానిక డివిజన్ ఇన్‌చార్జ్ బద్దెపూడి నరసింహగిరి, నాయకులు నరేష్, శేషు, రాము, హరినాయుడు తదిత ర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూముల రీసర్వే సమగ్రంగా పూర్తి చేయాలి



**కొడవలూరు అక్టోబర్ 4 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం భూముల రీసర్వేను సమగ్రంగా పూర్తి చేయాలని ఆర్‌డవో శ్రీనానాయక్ రెవినూ అధికారులకు అదేశించారు. కొడవలూరు మండలోని తహసీల్ధారు కార్యాలయంలో గురువారం తహసీల్ధారు రమాదేవి భూముల రీసర్వేలో భాగంగా గ్రామ విఆర్‌వోలతో నిర్వ హించిన సమిక్ష సమావేశమునకు ముఖ్యఅతిథిగా కావలి డివిజన్ ఆర్‌డివో శ్రీనానాయక్ హాజరైనారు. ఈ సమిక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో దామేగుంట, నాయుడుపాలెం, వెంకన్నపురం, కొడవలూరు, నార్త్‌రాజుపాలెం, రామన్నపాలెం గ్రామాల భూముల రీసర్వేను అక్టోబరు 20వ తేదిలోగా పూర్తి చేయాలని గ్రామ విఆర్‌వోలకు అదేశించారు. అంతేకాక ఎటువంటి వివాదాలు లేకుండా సమగ్రంగా సర్వేను పూర్తి చేయాలిని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్ధారు రమాదేవి, డిప్యూటి తహసీల్ధారు మధు, కావలి డిఐ రాములు, మండల ఆర్‌ఐ మల్లికార్జున్, సురేష్, సర్వేయర్ మహబూబ్ భాష, గ్రామ విఆర్‌వోలు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గోన్నారు.

## పొగాకుబోర్డులో రైతుల సమావేశం



**మర్రిపాడు, అక్టోబర్6, ప్రభాతవార్త:** పొగాకు బోర్డు సెక్రటరీ వేణుగోపాల్ గురువారం డిసిపల్లి పొగాకు బోర్డును సందర్శించారు. ఈసందర్భంగా ఆయన రైతులు సిబ్బందితో సమావేశం నిర్వహించారువ. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు బ్యారన్ రిజిస్ట్రేషన్ , ఎరువుల పంపిణీలో ఉన్న సమస్యల గురించి అడిగారు. రైతులు మాట్లాడుతూ పొగాకు విత్తనాలను, పొగాకుబోర్డు ద్వారా సరఫరా చేయాలని , అమోనియం సల్ఫేట్ ఒక బ్యారన్‌కు 20బస్తాలు ఇవ్వవలసిందిగా కోరారు. వేణుగోపాల్ మాట్లాడుతూ పొగాకు బోర్డు పొగాకు రైతులకు అన్ని విధాలుగా సహాయపడతామని తగిన సమయంలో రైతులకు ఎరువులు సరఫరా చేయడానికి చాలా కృషి చేశారని, రైతులు రెన్యువల్ రిజిస్ట్రేషన్ ను అక్టోబర్ 10వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా చేసిందన్నారు. పొగాకు బోర్డు ఇచ్చిన పరిమితి మేరకు పొగాకు పంట వేయాలని ఎక్కువ పంట వేయడం వలన కలిగే నష్టాలను తెలిపారు .పొగాకు రైతులకు ఎరువల పంపిణీని పరిశీలించారు. రైతులందరూ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కు అలవాటు పడాలన్నారు. ఈకార్యక్రమంలో పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి రాజశేఖర్, రైతు నాయకులు గాలినరసపనాయుడు , ఆరికట్ల జనార్ధన్‌నాయుడు , రైతులు , పొగాకుబోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

## మహీంద్ర స్కార్పియో-ఎన్ ను పరిశీలించిన ఎంపి ఆదాల




**నెల్లూరు అక్టోబర్ 6 ప్రభాతవార్త-విద్య** మహీంద్రా అండ్ మహీంద్రా సంస్ద ఇటీవల నూతనంగా విడుదల చేసిన స్కార్పియో-ఎన్ ను పార్లమెంట్ సభ్యుడు ఆదాలప్రభాకర్‌రెడ్డి, విజయాడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిలు పరిశీలించారు. గురువారం స్దానిక మినీ బైపాస్‌లోని ఎంపి కార్యాలయానికి మహీంద్రా సంస్ద నెల్లూరు జిల్లా డీలర్ బాలాజీ ఏజెన్సీస్ ఎండీ అనుమకొండ నరేంద్రనాథ్, షోరూం జనరల్ మేనేజర్ విశ్వనాథ్‌లు ఆదాలకు నూతన వాహనాని చూపించారు. ఈసంరద్భంగా ఎంపి ఆదాల మాట్లాడుతూ మహీంద్రా సంస్ద ప్రయాణికుల బద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఇటీవల సంస్ద విడుదల చేసిన నూతన వాహనాల విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఫైవ్ స్టార్ రేటింగ్ కలిగి ఉండడం విశేషమన్నారు. వినియోగదారులకు సౌకర్యవంతంగా వాహనాలు తయారు చెయ్యడమే కాకుండా బద్రతాప్రమాణాలను పాటించడంలో మహీంద్రా సంస్ద ముందుంటుందన్నారు. కొం డ్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా బద్రతా ప్రమాణాలతోపాటు సౌకర్యాల విషయంలో వినియోగదారుల నమ్మకం చూరగొన్న సంస్ద మహీంద్రా అని కొనియాడారు. భవిష్యత్‌లో మరిన్ని నూతన వాహనాలను నెల్లూరు ప్రజలకు అందించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఎంపి స్వయంగా నూతన వాహనాన్ని నడిపి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు బట్టేపాటి నరేంద్ర, సంస్ద సిబ్బంది పాల్గొన్నారు.